# మెతుకుసీమలో కారు జోరు

- ఆర్థిక, వైద్యారోగ్య శాఖల మంత్రి హరీశ్‌రావు
- మెదక్‌లో బీఆర్‌ఎస్ గెలుపు ఖాయం
- శశిధర్‌రెడ్డి బీఆర్‌ఎస్‌లో చేరడం హర్షణీయం
- రాష్ట్ర పథకాలను కేంద్ర ప్రభుత్వంతోపాటు పొరుగు రాష్ట్రాలు కాపీ కొడుతున్నాయ్
- తెలంగాణలో వేరే ప్రభుత్వాన్ని గెలిపిస్తే కరెంటు కష్టాలు తప్పవు



మాజీ ఎమ్మెల్యే శశిధర్‌రెడ్డిని బీఆర్‌ఎస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న మంత్రి హరీశ్‌రావు

పాపన్నపేట, అక్టోబర్ 13: మెదక్‌లో బీఆర్‌ఎస్ పార్టీ గెలిచి ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి హ్యాట్రిక్ విజయం సాధిస్తుందని, మెదక్ అభివృద్ధి పద్మాదేవేందర్‌రెడ్డితోనే సాధ్యమవుతుందని ఆర్థిక, వైద్యారోగ్య శాఖల మంత్రి హ రీశ్‌రావు పేర్కొన్నారు. శుక్రవారం మెదక్ మాజీ ఎమ్మెల్యే పట్లోళ్ల శశిధర్‌రెడ్డి ఆయన సొంత గ్రామమైన యూసూప్‌పేటలో మంత్రి హరీశ్‌రావు సమక్షంలో అనుచరులతో కలిసి బీఆర్‌ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా మంత్రి హరీశ్‌రావు మాజీ ఎమ్మెల్యే శశిధర్‌రెడ్డికి బీఆర్‌ఎస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మంత్రి హరీశ్‌రావు మాట్లాడుతూ కొంతమంది నాయకులు డబ్బుతోనే గెలుస్తామని అనుకుంటారని, మెదక్ ప్రజల ఆత్మగౌరవాన్ని ఎవరూ కొనలేరని ఆయన వెల్లడించారు. మెదక్ జిల్లా కేసీఆర్ ఆశీస్సులు ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి కృషితో దినదినాభివృద్ధి చెందుతున్నదని హరీశ్‌రావు తెలిపారు. ముఖ్యమంత్రి కేసీఆర్ మెదక్ జిల్లా కేంద్రం చేయడంతోపాటు కలెక్టరేట్, ఎస్పీ కార్యాలయం ఏర్పాటు చేశారని, వీటితోపాటు మెడికల్ కళాశాల మంజూరు చేసి జిల్లా అభివృద్ధికి పాటుపడ్డారని పేర్కొన్నారు. గతంలో మెదక్ ప్రాంత వాసులు ఘనపూర్ ఆనకట్ట సాగునీటి కోసం ధర్నాలు చేసి జీపులు కట్టుకుని హైదరాబాద్ వెళ్లేవారని, అప్పుడు సింగూరు నీరు ఘనపూర్ ఆనకట్టకు వదిలేవారని హరీశ్‌రావు అన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ హైదరాబాద్‌కు గోదావరి నీళ్లు తెచ్చి సింగూరు నీళ్లను మెదక్ జిల్లాకే వాడుకునేలా జీవో తెచ్చారని, దీంతో సింగూరు కింద ఘనపూర్ ఆనకట్ట పరిధిలో రెండు పంటలు పండుతున్నాయని మంత్రి హరీశశ్‌రావు గుర్తు చేశారు. అప్పట్లో వ్యవసాయం దండుగా అన్న నాయకుల నోటి నుంచి వ్యవసా యం పండుగ అనేలా ముఖ్యమంత్రి చేశారని మంత్రి పేర్కొన్నారు. అప్పట్లో కరెంటు కోసం, ఎరువుల కోసం, పెట్టుబడుల కోసం రైతులు పడరాని పాట్లు పడేవారని ముఖ్యమంత్రి కేసీఆర్ అధికారంలోకి రాగానే ఈ తిప్పలు ఏమీ లేకుండా రైతులు రాజులా బతికేలా చేశారని మంత్రి వెల్లడించారు. ఉచిత కరెంటు మేము ఇచ్చామని రేవంత్‌రెడ్డి చెబుతున్నాడని, అది ఉత్త కరెంటే అని మంత్రి ఎద్దేవా చేశారు. అప్పట్లో కరెంటు లేక సాగునీరు అందక ఎకరాలకొద్దీ పంట ఎండిపోయేదని, ప్రస్తుతం ఎక్కడా గుంట కూడా ఎండడంలేదని మంత్రి పేర్కొన్నారు.

**తెలంగాణ ఆచరిస్తున్నది... దేశం అనుసరిస్తున్నది..!**

రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న వినూత్న పథకాలను కేంద్ర ప్రభుత్వంతోపాటు పొరుగు రాష్ట్రాలు కాపీ కొడుతున్నాయని మంత్రి పేర్కొన్నారు. కంటివెలుగు కార్యక్రమాన్ని కేరళ, పంజాబ్, ఢిల్లీ ముఖ్యమంత్రులు చూసి ప్రశంసించారని ఆయన గుర్తు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన కొన్ని పథకాలను కేంద్రప్రభుత్వం సైతం కాపీ కొడుతున్నదని మంత్రి పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన రైతుబంధు పథకాన్ని సైతం ప్రధానమంత్రి కాపీ కొట్టారని మంత్రి హరీశ్‌రావు వెల్లడించారు. తెలంగాణలో వేరే ప్రభుత్వాన్ని గెలిపిస్తే కరెంటు కష్టాలు తప్పవని మంత్రి అన్నారు. కర్ణాటకలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టిన నుంచి కరెంటు ఉండటం లేదని మంత్రి వెల్లడించారు. ఈ విషయం సోషల్ మీడియాలో ఎంతగానో ప్రచారం అవుతున్న విషయాన్ని ఆయన గుర్తు చేశారు.

**మెదక్ అభివృద్ధికి శశిధర్‌రెడ్డి కృషి చేశారు**

మెదక్ మాజీ ఎమ్మెల్యే శశిధర్‌రెడ్డి మెదక్ అభివృద్ధికి ఎంతగానో కృషిచేశారని మంత్రి హరీశ్‌రావు పేర్కొన్నారు. రాజశేఖర్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న కాలంలో తాము, శశిధర్‌రెడ్డి శాసనసభలో ఉన్న విషయాన్ని ఆయన గుర్తు చేశారు. ఒక్కసారి మెదక్ పట్టణంలో ప్రధానమంత్రి పట్టాల పంపిణీ కార్యక్రమం నిర్వహించగా శశిధర్‌రెడ్డి, తాము ఒకే వేదికపై ఉన్నామని మంత్రి గుర్తు చేస్తూ శశిధర్‌రెడ్డి మంచి అవగాహన ఉన్న వ్యక్తి అని మంత్రి పేర్కొన్నారు. కాంగ్రెస్‌కు రాజీనామా చేసి బీఆర్‌ఎస్‌లో చేరిన తిరుపతిరెడ్డి, శశిధర్‌రెడ్డి ఆధ్వర్యంలో మెదక్ నియోజకవర్గంలో బీఆర్‌ఎస్ బలోపేతంతోపాటు, గెలుపు ఖాయమన్నారు.

**కాంగ్రెస్‌కు చెవులు ఉన్నయ్... కండ్లు లేవు**

కాంగ్రెస్ అధిష్టానానికి చెవులు ఉన్నాయి కానీ కండ్లు లేవని మెదక్ మాజీ ఎమ్మెల్యే శశిధర్‌రెడ్డి పేర్కొన్నారు. తాము ఎన్నో సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీకి కట్టుబడి ఉన్నామని కానీ గుర్తింపులేదని శశిధర్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ ఎన్నికల్లో 12మంది దరఖాస్తు చేసుకోగా టికెట్ ఎవ్వరికి ఇవ్వలేదని ఆయన గుర్తు చేశారు. తమకు ఇవ్వకున్న టికెట్ వేరే ఎవరికి ఇచ్చినా బాగుండేదని శశిధర్‌రెడ్డి అభిప్రాయపడ్డారు. కనీసం తిరుపతిరెడ్డికి ఇచ్చినా సంతోషపడే వారని శశిధర్‌రెడ్డి పేర్కొన్నారు. ఏదిఏమైనా ఎమ్మెల్యేగా పద్మాదేవేందర్‌రెడ్డి మరోమారు హ్యాట్రిక్ సాధించడం ఖాయమన్నారు. కార్యక్రమంలో మెదక్ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి, మెదక్ నియోజకవర్గ ఇన్‌చార్జి తిరుపతిరెడ్డి, ఇఫ్కో డైరెక్టర్ దేవేందర్‌రెడ్డి, ఏడుపాయల మాజీ చైర్మన్ గోపాల్‌రెడ్డి, సోములు, బీఆర్‌ఎస్ పార్టీ మండలా ధ్యక్షుడు విష్ణువర్ధన్‌రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ వెంకట్‌రెడ్డి, గురుమూర్తిగౌడ్, లింగారెడ్డి, శ్రీనాథ్‌తోపాటు వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, బీఆర్‌ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.



బీఆర్‌ఎస్‌లో చేరిన వారితో ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి, శాసనమండలి మాజీ ప్రొటెం చైర్మన్ భూపాల్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే సత్యనారాయణ

## మరింత పెరుగుతున్న బీఆర్‌ఎస్ బలం

- ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి
- వావిలాల సర్పంచ్, ఉపసర్పంచ్ బీఆర్‌ఎస్‌లో చేరిక

జిన్నారం, అక్టోబర్ 13: జిన్నారం మండలంలో బీఆర్‌ఎస్‌కు గ్రామాల వారీగా ప్రజల మద్దతు మరింత పెరుగుతున్నది. పార్టీకి ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు మరింత చేరువ అవుతున్నారని ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి అన్నారు. శాసనమండలి మాజీ ప్రొటెం చైర్మన్ భూపాల్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే సత్యనారాయణ సమక్షంలో వావిలాల సర్పంచ్ సుశాంతీనవనీత్‌రెడ్డి, ఉపసర్పంచ్ నవనీత్‌రెడ్డి అనుచరులతో కలిసి శుక్రవారం బీఆర్‌ఎస్‌లో చేరారు. వీరికి పార్టీ కండువా కప్పి బీఆర్‌ఎస్‌లోకి ఆహ్వానించారు. పార్టీలో చేరుతున్న వారందరికీ సముచిత గౌరవం ఉంటుందన్నారు. ఈ సందర్భంగా నవనీత్‌రెడ్డి మాట్లాడుతూ గ్రామంలో బీఆర్‌ఎస్‌ను పూర్తి బలోపేతం చేసి ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డిని గెలిపిస్తామన్నారు. కార్యక్రమంలో జడ్పీ వైస్‌చైర్మన్ ప్రభాకర్, బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు రాజేశ్,గ్రామాల ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

**అభివృద్ధి సంక్షేమానికి అండగా నిలవాలి**

గుమ్మడిదల, అక్టోబర్ 13: మండలపరిధిలోని కానుకుంట గ్రామానికి చెందిన పద్మశాలి సంఘం సభ్యులు శుక్రవారం ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి సమక్షంలో బీ ఆర్‌ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వారికి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అభివృద్ధి, సంక్షేమం ముందుకెళ్లాలంటే ఎన్నికల్లో బీఆర్‌ఎస్ ప్రభుత్వానికి హ్యాట్రిక్ విజయాన్ని అందించాలన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ సద్ది ప్రవీణావిజయ భాస్కర్‌రెడ్డి, జడ్పీటీసీ కుమార్‌గౌడ్, వైస్ ఎంపీపీ మంజులావెంకటేశ్ గౌడ్, గోవర్ధన్‌రెడ్డి, షేక్ హుస్సేన్, పద్మశాలి సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WANTED

★రామకృష్ణ గ్రూప్ Hyd, VJA శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల సేవకు, బేబి కేర్, ఇంటి/ వంటపని చేయుటకు వర్కర్స్ కావలెను. భో|| + వ|| + జీతం: 15-22 వేలు. ఏజెంట్లకు 5000/- కమీషన్. ఫోన్: 9281452833, 9281452844.
NT-320501

★Wanted Security Guards & Marketing Officers M/F at Sangareddy Sal: 25,000/-, Q: Degree, Age: 20 to 30 Yrs, Speak English & Hindi, Ph: 9490463421, 7972992966, 7093456901
NT-317970-All

★హరేకృష్ణ హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి భోజనం, జీతం: 16K to 18K ఏజెంట్ కమీషన్ 6k. Ph: 9640468899, 9640258899.
NT-310350-All

గమనిక: క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

## సంగారెడ్డి ఎస్పీగా రూపేశ్ బాధ్యతలు

సంగారెడ్డి కలెక్టరేట్, అక్టోబర్ 13: సంగారెడ్డి జిల్లా ఎస్పీగా చెన్నూరి రూపేశ్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటివరకు ఎస్పీగా పనిచేసిన రమణకుమార్‌ను ఎన్నికలసంఘం జిల్లా నుంచి బదిలీ చేసిన విషయం తెలిసిందే. రూపేశ్ స్వస్థలం వరంగల్ జిల్లా కాగా, ఆయన సాధారణ మధ్యతరగతి కుటుంబంలో జన్మించారు. సరోజనమ్మ, రమణయ్య తల్లిదండ్రులు. 2016 యూపీఎస్సీ పరీక్షలో 526వ ర్యాంకు సాధించిన రూపేశ్, 2017 బ్యాచ్‌కు చెందిన ఐపీఎస్ అధికారి ఇప్పటివరకు హైదరాబాద్‌లో డీసీపీగా పని చేశారు. ఆయనను జిల్లా నూతన ఎస్పీగా బదిలీ చేస్తూ ఈమేరకు రాష్ట్ర ప్రభుత్వ ప్రధానకార్యదర్శి శాంతి కుమారి ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా రూపేశ్ మాట్లాడుతూ జిల్లాలో శాసన సభ సాధారణ ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు కృషి చేస్తానని పేర్కొన్నారు.


## సీఎం సభాస్థలి కోసం స్థల పరిశీలన

నారాయణఖేడ్, అక్టోబర్ 13: ఎన్నికల ప్రచారంలో భాగంగా ఈనెల 30న సీఎం కేసీఆర్ నారాయణఖేడ్‌కు రానున్న నేపథ్యంలో శుక్రవారం ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్‌రెడ్డి సీఎం సభాస్థలి, హెలీప్యాడ్ల కోసం స్థల పరిశీలన చేశారు. ఇందులోభాగంగా నారాయణఖేడ్ పట్టణంలోని రెహమాన్ ఫంక్షన్‌హాల్ పక్కనున్న ఖాళీస్థలాన్ని, పట్టణ సమీపంలోని వెంకటాపూర్ చౌరస్తాలోని స్థలంతోపాటు పలు స్థలాలను పరిశీలించారు. సభాస్థలి, హెలీప్యాడ్లకు సరిపడే విధంగా స్థలాలను అన్వేషిస్తున్నట్లు ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి తెలిపారు. గుర్తించిన స్థలాలను మంత్రి హరీశ్‌రావు స్వయంగా పరిశీలించి ఎంపిక చేస్తారని చెప్పారు. అదేవిధంగా వాహనాల పార్కింగ్ తదితర విషయాలపైన ఎమ్మెల్యే సమీక్షించారు. ఎమ్మెల్యే వెంట మాజీ సర్పంచ్ ఎం.ఏ.నజీబ్, నాయకులు రవీందర్ నాయక్, రాజునాయక్, ముజామిల్, అంజాగౌడ్ తదితరులు ఉన్నారు.

## మెదక్‌లో భారీ మెజార్టీ రావడం ఖాయం

- బీఆర్‌ఎస్‌లో చేరిన పీసీసీ అధికార ప్రతినిధి మామిండ్ల ఆంజనేయులు
- బీఆర్‌ఎస్ కండువాకప్పి ఆహ్వానించిన మంత్రి హరీశ్‌రావు

మెదక్, అక్టోబర్ 13 (నమస్తే తెలంగాణ) :మెదక్ నియోజకవర్గంలో బీఆర్‌ఎస్‌కు ఆదరణ పెరుగుతున్నదని, కాంగ్రెస్ పార్టీ నుంచి ఒక్కొక్కరుగా బీఆర్‌ఎస్‌లో చేరుతున్నారని మంత్రి హరీశరావు అన్నారు. శుక్రవారం పీసీ సీ అధికారప్రతినిధి, మెదక్ పట్టణ 5వ వార్డు కౌన్సిలర్ మామిండ్ల ఆంజనేయులు బీఆర్‌ఎస్‌లో చేరారు. ఆంజనేయులు స్వగృహంలో మంత్రి హరీశ్‌రావు, ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి సమక్షంలో అనుచరులతో కలిసి బీఆర్‌ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఆంజనేయులుకు కండువాకప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ సీఎం కేసీఆర్ సంక్షేమ పథకాలకు ఆకర్షి తులై కాంగ్రెస్ పార్టీని వీడి బీఆర్‌ఎస్‌లో చేరుతున్నారని గుర్తు చేశారు. నియోజకవర్గంలో ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి భారీమెజార్టీతో గెలుపొందడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మాజీఎమ్మెల్యే పట్లోళ్ల శశిధర్‌రెడ్డి, రాష్ట్ర నాయకుడు కంఠారెడ్డి తిరుపతిరెడ్డి, మున్సిపల్ చైర్మన్ తొడుపునూరి చంద్రపాల్, వైస్‌చైర్మన్ మల్లికార్జున్‌గౌడ్, ఏఎంసీ చైర్మన్ జగపతి, జిల్లా పరిషత్ వైస్‌చైర్మన్ లావణ్యారెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ హనుమంత్‌రెడ్డి, ఆత్మకమిటీ చైర్మన్ అంజాగౌడ్, కౌన్సిలర్లు కృష్ణారెడ్డి, కిశోర్, సుంకయ్య, జయరాజు, శ్రీను, బీఆర్‌ఎస్ నాయకులు ప్రవీణ్‌గౌడ్, అరవింద్‌గౌడ్, పాలిన్ బాని, సయ్యద్ ఉమర్, జడ్పీటీసీ శ్రీనివాస్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, రాగి అశోక్, లింగారెడ్డి, పెరికె కిషన్, కొండ శ్రీను, గుండు బాలరాజ్, కసాపురం కిరణ్, దినేశ్, యాదగిరి పాల్గొన్నారు.



మంత్రి హరీశ్‌రావు సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరుతున్న మామిండ్ల ఆంజనేయులు

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ
Telangana Today
FOR LOCAL TO GLOBAL NEWS
పుట్టినరోజు, పదవీ విరమణ, వార్షికోత్సవ శుభాకాంక్షలు,
వర్ధంతి, జయంతి, లీగల్ నోటీసులు
మరియు ఇతర ప్రకటనల కొరకు
ఈ దిగువ తెలిపిన నెంబర్లపై సంప్రదించగలరు.
ప్రకటనల విభాగం సెల్: 80966 77655
సిద్దిపేట/గజ్వేల్/తూప్రాన్/మెదక్ : 80966 77663
సంగారెడ్డి/జహీరాబాద్/నారాయణఖేడ్ : 9182777658
పటాన్‌చెరు : 80966 77657